మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 28 ఆగస్టు 2024 పేజీలు 8

- సమయపాలన పాటించని సిబ్బందిలో పాలన అస్తవ్యస్తం
- ఒప్పందం మేరకు రోజు మార్చి రోజు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది?
- ఎదురు చూసి చూసి కునుకు పడుతున్న వినియోగదారులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- రిజిస్ట్రేషన్ డాటా మిస్ వల్ల డబల్ రిజిస్ట్రేషన్
- ఓ ప్రైవేట్ కంప్యూటర్ వ్యక్తి చేతులు వసూలు రాజా, వసూలు దందా
- పెళ్లిళ్ల పేరుమీద 3000 వసూలు దందా ?

# అలంపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో..

# డబ్బు.. డబ్బు..

**సమయపాలన పాటించిన సిబ్బంది రిజిస్ట్రేషన్ కార్యాలయం అస్తవ్యస్తంగా మారింది. అరకొర సిబ్బందితో కార్యాలయ పనులు కుంటూ పడుతున్నాయి. రోజువారి వేతనాలతో పని చేస్తున్న సిబ్బంది వినియోగదారుల జేబులు కొల్లగొడుతున్నారు. అధికారుల కనుసన్నలో సజావుగా సాగాల్సిన పాలనకు అమ్య మేల మరకలు అంటుకుంటున్నాయి. అన్ని రికార్డులు సరిగా ఉన్న చేతులు తడపాల్సిన పరిస్థితి అలంపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నెలకొంది.**

***- ఆలంపూర్ మేజర్ న్యూస్***


ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న సబ్ రిజిస్టర్ కుర్చీ, జూనియర్ అసిస్టెంట్ సీటు


సీ ఫారంను రాస్తున్న ప్రైవేటు కంప్యూటర్ ఆపరేటర్ వ్యక్తి


సబ్ రిజిస్టర్ కార్యాలయంకు రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన వినియోగదారులు

● ***అలంపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఓసారి పరిశీలిద్దాం.....*** అలంపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలో అలంపూర్ తాలూకా తో పాటు రాయచూరు వరకు రిజిస్ట్రేషన్లు గతంలో జరిగాయి. అలంపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయం సిబ్బంది వినియోగదారులతో కిటకిటలాడింది. తెలంగాణ ఏర్పాటైన అనంతరం ఆలంపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధి కుదిరించబడింది వాటితో సిబ్బంది కొరత ఏర్పడింది. అలంపూర్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేసి ఉన్నత అధికారులు చేతులు దులుపుకున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ కార్యాలయ పాలన హస్తవ్యస్తంగా మారింది. చేతివాటలకు అడ్డగా అలంపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయం నిలిచింది. గతంలో అలంపూర్ రిజిస్టర్ తో పాటు సిబ్బంది దాదాపు 14 రోజులపాటు రిమాండ్ కు వెళ్లడం జరిగింది. సిబ్బంది జైలుకు వెళ్లడంతో ఆలంపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయం మాయని మరకలుగా నిలిచిపోయాయి.

● ***ఆఫీసులో వినియోగదారుల వ్యక్తిగత డేటాలీక్ ,డబుల్ రిజిస్ట్రేషన్ కు దారితీస్తున్న వైనం....*** సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డబుల్ రిజిస్ట్రేషన్లు జరగటం అసాధ్యం. ఒకసారి రిజిస్ట్రేషన్ పక్కాగా జరుగుతే పొజిషన్లో ఉన్న వ్యక్తి స్థలం ఎవరికి రిజిస్ట్రేషన్ కాదన్నది ప్రభుత్వం ఇస్తున్న భద్రత. కానీ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం అధికంగా కనిపిస్తుంది. అలంపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులు కనుసన్నలలో వినియోగదారుల వ్యక్తిగత సమాచారాన్ని కొంతమందిని ఏర్పాటు చేసుకొని ప్రైవేటు కంప్యూటర్ ఆపరేటర్ వ్యక్తులు బయటకు పంపిస్తున్నారు అని ఆరోపణలు దండిగా వినిపిస్తున్నాయి. ఒకరికి జరిగిన రిజిస్ట్రేషన్ సమాచారాన్ని బయటకు పంపించి డబుల్ రిజిస్ట్రేషన్లకు దారులు ప్రైవేటు కంప్యూటర్ ఆపరేటర్లు తెరుస్తున్నారు అని గుసగుసలు జరుగుతున్నాయి. డబుల్ రిజిస్ట్రేషన్ ల సంఘటనలో ఆలాంపూర్ సబ్ రిజిస్టర్ తో పాటు ఇరువురు ప్రైవేట్ వ్యక్తులు సబ్ జైలుకు రిమాండ్ పై వెళ్లడం జరిగింది. ప్రస్తుతం ప్రైవేట్ వ్యక్తుల చేతివాటం వినియోగదారులకు చుక్కలు చూపిస్తుండగా సిబ్బందికి జేబులు విందుగా మారినట్లు తెలుస్తోంది.

● ***ప్రైవేట్ వ్యక్తుల చేతిలో వసూళ్ల దందా....*** అలంపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులదే హవా ఇక్కడ ఏ పని జరగాలన్న ప్రైవేట్ వ్యక్తుల తను సన్నలలోనే నడుస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలంపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్స్ కొరత ఉన్నందున ప్రతి ఒక్క రిజిస్ట్రేషన్ కంప్యూటర్ ద్వారా ఆన్లైన్లో పొందుపరచాల్సి ఉంటుంది. కానీ ఆలంపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఇద్దరు ప్రైవేటు వ్యక్తులను పెట్టుకుని కార్యాలయంలో దోపిడి రాజ్యంగా మార్మోగుతుంది. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ లేక పోవడంతో ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులను కంప్యూటర్ ఆపరేటర్లుగా కార్యాలయ సిబ్బంది ఏర్పాటు చేసుకున్నారు. వీరికి దినసరి వేతనంగా ఒక్కొక్కరికి 300 చొప్పున ఇరువురికి చెల్లిస్తున్నారని సమాచారం. ఇద్దరు ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్లకు కార్యాలయ సిబ్బంది వేతనాల నుంచి చెల్లించడం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. వినియోగదారుల చెవులు పిండి వసూలు చేసిన మొత్తములో వారికి దినసరి వేతనాలు చెల్లిస్తున్నట్లు సమాచారం.

● ***ప్రభుత్వ సిబ్బంది మధ్య ఒప్పందమా?.....*** అలంపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ సిబ్బంది

మిగతా 2లో

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు

**- పాఠశాలలోని స్టోర్ రూమ్‌ని పరిశీలించి అసంతృప్తి వ్యక్తం**

**- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**లింగాల, మేజర్ న్యూస్:** విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రతిష్ట చర్యలు చేపట్టినట్లు, ప్రతి విద్యార్థులు విద్యా ప్రమాణాలు పెంపుకై ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టినట్టు నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అప్పాపూర్ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల లో జిల్లా కలెక్టర్ విద్యార్థులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో చెంచు విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. విద్యార్థులతో సంభాషించిన జిల్లా కలెక్టర్ పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని స్టోర్‌రూమ్‌ని పరిశీలించిన ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. స్టోర్ రూమ్‌లో పరిశుభ్రతను పాటించి క్రమ పద్ధతిలో అమర్చాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిద్రిస్తున్న డార్మెటరీ హాల్‌ను సందర్శించి వసతులను పరిశీలించారు. ఈసందర్భంగా విద్యార్థులు పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి పలు సబ్జెక్టులపై ప్రశ్నలను అడిగారు. సబ్జెక్టులో కాస్త వెనుకబడినట్లు గుర్తించిన కలెక్టర్ స్పెషల్ క్లాసులు తీసుకోవాలంటూ ప్రిన్సిపాల్‌కి సూచించారు. వర్షాకాలం అయినందున విష జ్వరాలు ప్రబలకుండా సరైన శానిటేషన్ పాటించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. పుల్లాయపల్లిలో చెంచులు నూతనంగా నిర్మించిన ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వం నిర్దేశించిన మెను ప్రకారం పౌష్టికాహారాన్ని ప్రతి విద్యార్థికి అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. ప్రతి విద్యార్థి లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో మాధవి తదితరులు పాల్గొన్నారు.





# జూరాలకు భారీగా కృష్ణమ్మ పరవళ్ళు

**- నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 25 గేట్లు తెరిచి దిగువకు వదిలారు**

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు మళ్లీ వరద ప్రవాహం కొనసాగుతుంది ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు ఎగువన నిన్న నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 25 క్రస్ట్ గేట్లు తెరిచి దిగువకు 1,51,460 క్యూసెక్కుల నీటిని వదిలారు అలాగే ఇక్కడ కురుస్తున్న వర్షాలకు నీటి శాతం మరింత పెరిగి జూరాలకు 1,85,000 క్యూసెక్కుల నీరు

మిగతా 2లో



# సింగిల్ విండో సొసైటీల బలోపేతానికి కృషి

**- డిసిసిబి చైర్మన్‌ను సత్కరించిన విండో చైర్మన్లు**



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సింగిల్ విండో సొసైటీల ఆర్థిక అభ్యున్నతి బలోపేతం కోసం కృషి చేస్తాను అని డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గతంలో మెజార్టీ పియస్ఇయస్ చైర్మన్లు బ్యాంక్ నిర్లక్ష్యానికి గురై తీవ్ర అసమానతలకు కారణమైందన్నారు. ప్రస్తుతం అటువంటి పొరపాటులు జరగకుండా తమ పాలక వర్గం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని సంఘాలను సమాన స్థాయిలో అభివృద్ధి చేస్తాము అన్నారు. మంగళవారం డిసిసి బ్యాంక్ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా పిఎసియస్ చైర్మన్ల ఫోరం ఆధ్వర్యంలో విష్ణువర్ధన్‌రెడ్డికి ఘనసన్మానం చేశారు. ఈ సంధర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డికి గజమాలతో సత్కరించారు. ఫోరం జిల్లా చైర్మన్ పోతుల మధుసుధన్‌రెడ్డి అధ్యక్షతను జరిగిన సన్మాన కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సహకార రంగం అభివృద్ధి కోసం కేంద్ర సహకార శాఖ ఆర్థిక విభాగం రూ॥ 5 వేల కోట్లు ఋణాన్ని మంజూరు చేసింది అన్నారు. ఈ మొత్తంలో దాదాపు 500 కోట్ల రూపాలు డిసిసిబికి సమకూర్చుతాయి అన్నారు. ఈ నిధులతో జిల్లా పరిధిలో ఉండే 78 సొసైటీల ద్వారా కార్యకలాపాలు సాగిస్తాము అని తెలిపారు. అవన్ని ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు అవకాశం ఏర్పడుతుంది. వచ్చేనెల మొదటి వారం నుండి కొత్త జిల్లాల వారిగా సమీక్ష సమావేశాలు

మిగతా 2లో

## జూరాలకు భారీగా కృష్ణమ్మ పరవళ్ళు

(మొదటి పేజీ తరువాయి)

వస్తుందని అధికారులు తెలిపారు. 44 గేట్లు తెరిచి 1,78,948 క్యూసెక్కుల నీటి ని దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 29,053 క్యూసెక్కుల నీటిని ,కోయిల్ సాగర్ కి 630 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 91 కుడి కాలువ ద్వారా 485 క్యూసెక్కుల, ఎడమ కాలువ ద్వారా 820 , ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు50 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8,591టీఎంసీల నీటి నిల్వ ఉంది మొత్తం దిగువకు 2,10,777 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

## సింగిల్ విండో సొసైటీల బలోపేతానికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వరి ధాన్యం సేకరణలో గతంలో పిఏసియస్‌కె ప్రభుత్వ భాగస్వామ్యం కల్పించగా ఆతర్వాత చాలా మండలల్లో మహిళ పొదుపు సంఘాలకు ఇవ్వడం వల్ల కొన్ని సంఘాలు ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది అని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ విషయమై రాష్ట్ర మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం సుదర్శన్‌గౌడ్, డిసిసి బ్యాంక్ డైరెక్టర్లు రంగారెడ్డి, భూపతిరావు, వంశీచంద్‌రెడ్డి, డిసియంయస్ డైరెక్టర్లు సుభాన్, ఈదప్ప, నాబార్డ్ డైరెక్టర్ వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, రఘు, వాసుదేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలు స్టెరాయిడ్స్ వాడకూడదు



**ఐజ మేజర్‌న్యూస్ :** ఆర్ఎంపీలు స్టెరాయిర్స్ టాబ్లెట్లు వాడకూడదని జోగులాంబ గద్వాల జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ సిద్ధప్ప ఆదేశాల మేరకు టిటి దొడ్డి గ్రామంలో మంగళవారం రోజు మెడికల్ అధికారి విష్ణు, చిన్నపిల్లల స్పెషలిస్ట్ డాక్టర్ నాగార్జున , సూపర్వైజర్ శ్రీనివాస్ , మహేశ్వేష్ ,ప్రైవేటు ప్రాక్టీస్ చేస్తున్న బలిజ సాయి ఆర్ఎంపీ క్లినిక్ ను సందర్శించారు .ఆయన క్లినిక్ లో స్టెరాయిడ్స్ వాడుతున్నట్లు చిన్న పిల్లలకు వైద్యం చేస్తున్నట్టు గర్భిణీ స్త్రీలను చూస్తున్నట్లు గుర్తించడం జరిగింది. ఈ వైద్యము ఆయన పరిధిలో లేనిది కాబట్టి హెచ్చరించి , ఈ వైద్యం చేస్తే చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. అదేవిధంగా ఐజ మండలంలోని ఇతర ఆర్ఎంపీలు ఎవరైనా స్టెరాయిడ్స్ వాడినచో కఠిన చర్యలు తీసుకొనబడునని డాక్టర్ విష్ణు చెప్పారు.

## విద్యార్థులకు స్కాలర్షిప్పుల పంపిణీ



**ఐజ మేజర్ న్యూస్:** మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ భూంపురం పాఠశాలల గత విద్యాసంవత్సరము 9వ తరగతిలో అధిక మార్కు లతో ఉత్తీర్ణత సాధించిన ప్రస్తుతము పదవతరగతిలో చదువుచున్న పది మంది విద్యార్థులకు బమోస్టాట్ ఇండియా లిమిటెడ్, బయోజైమ్ ప్రగతి స్కాలర్షిప్పులను అందించారు. బమెస్టాట్ సేట్స్ ఆఫీసర్ ఎం.సురేష్, శేషకుమార్, వేణుగోపాల్ పాఠశాల ప్రధానోపాద్యులు. వకులమాలిక, సీనియర్ ఉపాధ్యాయులు భీమేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి ఒక్కో విద్యార్థికి రూ 2500/- చొప్పున రూ.25 వేల నగదును అందజేశారు. కంపెనీ వారు భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమము కొన సాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ డా. నూర్జహాన్

**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** మంగళవారం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ నూర్జహాన్ బాధ్యతలు చేపట్టారు. ఇందుకు సంబంధించి యూనివర్సిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె గతంలో యూనివర్సిటీ లో ఎన్నో కీలక బాధ్యతలు చీఫ్‌వార్డెన్‌గా, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా, విభాగాధిపతిగా, పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ గా, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్‌గా, అకాడమీక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ గా ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం రసాయన శాస్త్రం విభాగానికి బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు, నూర్జహాన్‌కి శుభాకాంక్షలు తెలియజేసి, ఘనంగా సన్మానించారు. డా రవికుమార్, డా భూమయ్య, డా అర్జున్ కుమార్, డా ప్రభాకర్ రెడ్డి, డా ఈశ్వర్, సుదర్శన్ రెడ్డి, ఫార్మసీ కాలేజీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బు.. డబ్బు..

(మొదటి పేజీ తరువాయి)

మధ్య ఒప్పందంలో భాగంగా రోజు మార్చి రోజు విధులకు హాజరవుతున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. ఒకరోజు సెలవు ఒకరు తీసుకుంటే, మరుసటి రోజు ఇంకొకరు సెలవు తీసుకుంటున్నట్లు సమాచారం. కాగా ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు ఎన్ని ఉంటాయన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఆలంపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్లు ఇద్దరు ఉండగా ఒకరు జడ్చర్ల నుంచి మరొకరు మక్తల్ నుంచి, సబ్ రిజిస్టర్ హైదరాబాదు నుంచి ప్రతిరోజు వారి వారి గమ్యస్థానాల నుంచి విధులకు హాజరవుతున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులు కార్యాలయాల పరిధిలో నివాసం ఉండాలని నిబంధనలు ఉన్నాయి. ఇంటి అద్దె కోసం కార్యాలయ పరిధిలోని ఒక చిరునామను పొందుపరిచే అవకాశాలు చాలా ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు దాదాపు 80% సుదూర ప్రాంతాల నుంచి విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని సిబ్బంది ప్రతిరోజూ ప్రయాణం చేయలేక విధులకు సెలవు పై వెళుతున్నట్లు వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

● **ప్రేమించుకున్న జంటలను దోచేస్తున్న వైనం....** ప్రేమించుకుని తల్లిదండ్రులను ఎదురించి ఒకటైన రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రేమ జంటలకు తిప్పలు తప్పడం లేదు. అలంపూర్ సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో ఎవరు ప్రేమ వివాహం చేసుకున్న అమ్మయ్యలు ఇచ్చుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రేమ జంటలు నిరుపేదలైన, నిరుద్యోగులైన, వివాహ రిజిస్ట్రేషన్ కు వెళితే కార్యాలయంలో ప్రవేట్ వ్యక్తులు చుక్కలు చూపిస్తున్నారు. వివాహ రిజిస్ట్రేషన్ లో సిబ్బంది అందరి చేతులు తడుస్తూనే అక్షింతలు పడే పరిస్థితులు నెలకొన్నాయి. రూ.500 ఖర్చుతో వివాహ రిజిస్ట్రేషన్ జరగాల్సి ఉన్న, రూ.3000 వసూలు చేస్తున్నారని ప్రేమ జంటలు వాపోతున్నారే తప్ప ఎటువంటి ప్రతిఘటనకు పాల్పడలేదు నేటి వరకు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నత అధికారులు స్పందించి ఆలంపూర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతున్న వసులుదందను నిరోధించి వినియోగదారులకు సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

● **ఆఫీస్ పర్సనల్ డేటా ఎలా లీక్ అవుతుంది?.....** అలంపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో వినియోగదారులు తమ యొక్క ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత వినియోగదారుల పర్సనల్ డేటా ఎలా లీక్ అవుతుందని వినియోగదారులు లబోదిబోమంటూ మొరపెట్టుకుంటున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అయిన లబ్ధిదారుల యొక్క డేటాను కంప్యూటర్ ఆపరేటర్లకు సిబ్బందికి తప్ప వినియోగదారుల డేటా ఎవరికి తెలియదు, కానీ రిజిస్ట్రేషన్ అయిన లబ్ధిదారుల డేటా రెండు మూడు రోజులకే రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఉన్న కొంతమంది వినియోగదారుల లీక్ డేటాను బయటకు పంపించి మూడు పువ్వులు ఆరు కాయలుగా సిబ్బంది చేతివాటం ఉన్నదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. వినియోగదారుల పేరు మీద రిజిస్ట్రేషన్ అయిన డేటా వేరే వారికి లీకు చేయడంతో అసలైన వినియోగదారుని పేరు మీద ఉన్న ప్లాట్లను కొంతమంది మధ్య దళారులు అదనుగా చూసుకొని తమ బంధువుల పేరు మీద రిజిస్ట్రేషన్ అయినట్లు నకిలీ డబ్బులు రిజిస్ట్రేషన్లు తయారవుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ తథాంగాని అంత జిల్లా అధికారులు స్పందించి ఆలంపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

● **విధుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదు...** ఆలంపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన పాటించాలి. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించకూడదు. కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులు ఉన్నారని సమాచారం మాకు తెలియదు. విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటాం. పై అధికారులకు నివేదిక అందజేస్తాం.

**– హెడ్ క్లర్క్ రాజు**

## ఇన్‌టెక్ సంస్థ ఆధ్వర్యంలో నేడు క్విజ్ పోటీలు

**మహబూబ్‌నగర్ టౌన్, మేజర్ న్యూస్ :** ఇన్‌టెక్ సంస్థ ఆధ్వర్యంలో నేడు మహబూబ్‌నగర్ మండల అర్బన్ స్థాయి క్విజ్ పోటీలు స్థానిక ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ డా॥ నాగేంద్ర స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. వారసత్వం పట్ల పిల్లలలో అవగాహన పెంచేందుకు ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాలల బాల బాలికలకు ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అన్నారు. జాతీయ స్థాయి వారసత్వ క్విజ్ పోటీల్లో భాగంగా నేడు ఉదయం 10.30 గంటలకు ఇక్కడ పోటీలు జరుగుతాయి అన్నారు. మండలంలోని 11 పాఠశాలల నుండి 37 జట్లు తమ పేర్లను నమోదు చేసుకున్నాయి అన్నారు. క్విజ్‌పోటీల్లో గెలుపొందిన జట్టుతో సహా జిల్లా లోని మిగత 16 మండలాల జట్లు, జిల్లాస్థాయి పోటీలలో తలబడనున్నాయి. మధ్యాహ్నం 1.30 గంటలకు ఇదే పాఠశాలలో జిల్లా స్థాయి పోటీలు జరుగుతుంది. అనంతరం విజేతలకు డిఈఓ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేస్తారు.

## ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** ఆత్మకూర్ పోలీస్‌స్టేషన్ ను వనపర్తి ఎస్పీ గిరిధర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆయన రిసెప్షనను సందర్శించి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల వివరాలను ఆరా తీసి త్వరగా పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా స్టేషన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సిఐ శివకుమార్, ఎస్సై నరేందర్, ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు ఉన్నారు.

## మురుగు నిల్వలు తొలగించండి



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** ఆత్మకూర్ ఉర్దూ మీడియం పరిసర ప్రాంతాల్లోని కాలువల్లో మురుగు నీరు నిల్వలు తొలగించాలని కోరు తూ మంగళవారం కాలనీవాసులు ఆత్మకూర్ మున్సిపల్ మేనేజర్ భూపాల్ కు వినతిపత్రం సమర్పించారు. ఉర్దూ మీడియం స్కూల్ సమీపంలో పరిపారిశుధ్య అస్తవ్యస్తంగా ఉందని సూచించారు. మురుగునీటి కారణంగా వ్యాధులు రావడానికి అవకాశం ఉందని, వర్షం పడితే రోడ్డుపైకి మురుగునీరు ప్రవహి స్తుండడంతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మురుగు కాలువ సమస్య తక్షణం పరిష్కరించాలని కాలనీవాసులు సందర్భంగా కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఫెరోజ్, జమాల్, జహంగీర్, జుబేర్, శాలం, అబ్దుల్, మునీర్, ఉన్నారు.

## అలుగును పూడిక తీయించిన ఎమ్మెల్యే



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్ :** శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి గ్రామం లో జక్కన్న కుంట నిండి అలుగు పారుతున్న సమయాలలో నీళ్ల ట్యాంకు, పోచమ్మ గుడి వాటర్ ఫిల్టర్ గది ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్నందున గ్రామ పెద్దలు ఇట్టి విషయాన్ని శ్రీరంగాపురం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు దృష్టికి తీసుకెళ్లారు. శ్రీహరి రాజు అధిక వర్షపాతం నమోదైనప్పుడు చెరువు అలుగు ఎక్కువగా పారినప్పుడు వాగు సమీపంలో ఉన్న నీళ్ల ట్యాంక్, పోచమ్మ గుడి కొత్తగా నిర్మించిన మంచినీటి గది ని పరిశీలించి వెంటనే ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి ఇట్టి విషయాన్ని తెలుపగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి అలుగును విశాలంగా చేయమని శ్రీహరి రాజుకు ఆదేశించడం జరిగింది. వెంటనే సొంత ఖర్చులతో జెసిబి ని పిలిపించి దగ్గర ఉండి పనులు ప్రారంభించడం జరిగింది. దీనికిగాను గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు ఎమ్మెల్యే కి, శ్రీహరి రాజుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో నాగసానిపల్లి గ్రామ పెద్దలు, యువకులు పాల్గొనడం జరిగింది.

## మండల కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ గంగ్వార్ సంచిత్

**వనపర్తి రూరల్ , మేజర్ న్యూస్ :** జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ వనపర్తి మండల కార్యాలయాన్ని మంగళవారం సందర్శిం చారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ మెర్జింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఉపాధి హామీకి సంబంధించిన అన్ని రిపోర్ట్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో యాదయ్య , ఎంపీడీవో రాఘవ , ఎంపీ ఓ సుదర్శన్ , ఏపీఓ సుకన్య పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**మదనాపురం, మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బి. ఆర్. ఎస్. నాయకుడు మాసన్న యాదవ్ తండ్రి లక్ష్మన్న అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, బాలకృష్ణ,వెంకటేష్ యాదవ్, కురుమూర్తి, చాంద్ పాషా, రాజకుమార్, శివకుమార్ నాయుడు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ గెల్వలాంబ మాత రథోత్సవం



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ గెలవలాంబ మాత రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ గెలవలాంబ మాత జాతర ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు మంగళవారం ఉదయం బ్రహ్మోత్సవ కార్యక్రమాన్ని భక్తజన సమూహంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. యువకులు ఆసక్తిగా రథోత్సవాన్ని ముందు వెనుకకు లాగుతూ జై గెలవలాంబ మాత అంటూ నినాదాలు చేస్తూ కేరింతలు కొడుతూ భక్త పారవశంతో తేరును లాగారు. మహిళలు చిన్నారులు విచ్చేసి రథోత్సవ కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించారు. రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి వాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకటస్వామి మాజీ చైర్మన్ జువ్వ కృష్ణయ్య బాద మోని బాలస్వామి జనార్ధన్ శేఖర్ ముదిరాజ్ ఎలా గౌడ్ మురళి గౌడ్ చక్రవర్తి రాజయ్య స్వామి చంద్రమౌ ళి ఎర్రవోలు శ్రీను విష్ణుమూర్తి దేవేందర్ వెంకటేష్ రమేష్ స్వామి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పూజారి చక్రపాణిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

### - బిజెపి దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెల్లి రాము



**ఆత్మకూర్, మేజర్‌న్యూస్:** కృష్ణ మండలం ముడుమాల్ గ్రామంలో దళిత వధూవరులు, వారి కుటుంబ సభ్యులను ఆలయ ప్రవేశం చేయకుండా అడ్డుకున్న ఆలయ పూజారి చక్రపాణి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని బిజెపి దళిత మోర్చా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెల్లి రాము డిమాండ్ చేశారు. మంగళవారం మేజర్ న్యూస్ తో అయన మాట్లాడుతూ ఆలయ పూజారిగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న చక్రపాణి దళిత నూతన వధూవరులను అవమానించడం అత్యంత దారుణమైన చర్యగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. దళిత జంటను అవమానించిన చక్రపాణిని అరెస్టు చేయాలని, లేకుంటే బిజెపి దళిత మోర్చా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు బోరెల్లి రాము ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మాస్టర్ సుధీర్ కుమార్‌కు ఘనంగా సన్మానం



**ఐజ మేజర్ న్యూస్ :**అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ ఎగ్జామ్ కోర్సులో ఐజ మండల వాసి మాస్టర్ సుధీర్ కుమార్ కు అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈనెల 21వ తేదీ నుండి 26వ తేదీ వరకు జార?ండ్ లోని రాంచినందు అంతర్జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ ఎగ్జామ్ కోర్స్ లో పాల్గొని పట్టా తీసుకున్నటువంటి మాస్టర్ కే సుదీర్ కుమార్ ని ఉమ్మడి జిల్లా టెక్నికల్ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మాస్టర్ కే శ్రీహరి మరియు తోటి మిత్రులు ఈ కార్యక్రమంలో మాస్టర్ సుధీర్ కుమార్ ని సన్మానించడం జరిగింది.

## ఓటరు జాబిత సవరణ చేయాలని గ్రామస్తుల వినతి



**వెల్దండ .మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల ముందే ఓటరు జాబిత సవరణ చేయాలని రాచూరు గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి పద్మకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. గతంలో 2019లో తయారుచేసిన ఓటర్ జాబితా వార్డుల విభజనలో అశాస్త్రీయంగా ఉన్నాయని వినతిలో పేర్కొన్నారు. ఓటర్ జాబితా తయారీలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఓటరు జాబితా సవరణలు క్రమ పద్ధతిలో వచ్చేయాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సురేష్ రెడ్డి . ప్రేమ్ కుమార్. శివశంకర్. వెంకటయ్య జంగయ్య. మహేష్ .అనిల్ . జంగయ్య. పాపయ్య తదితరులు ఉన్నారు.

# షరతులు లేకుండా వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలి

### - తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు డిమాండ్




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రైతురుణమాఫీకి ఎలాంటి షరతులు లేకుండా రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం రోజు ధర్నా చేశారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అయినా కూడా ఇంకా రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 55 శాతం మంది రైతులకు రుణమాఫీ అందలేదని ఆయన విమర్శించారు రాష్ట్ర వ్యాప్తంగా రైతుల వ్యవసాయ రుణాలు 31 వేల కోట్లు మాఫీ చేస్తామని ప్రకటించి బడ్జెట్లో 26 వేల కోట్లు కేటాయించి కేవలం17, 933 కోట్ల రూపాయలు మాఫీ చేశారని ఇంకా 13 వేల కోట్ల రూపాయలు రైతాంగానికి మాఫీ చేయాల్సి ఉందని రెండు లక్షల పైన అప్పు ఉన్న రైతులకు నేటికీ మాఫీ చేయలేదని అంతకన్నా తక్కువ ఉన్న రైతాంగాన్ని కూడా అనేక రకాలుగా సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని రైతాంగానికి మాఫీ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని ఆయన ప్రభుత్వాని డిమాండ్ చేశారు రుణమాఫీ అయినటువంటి రైతులకు బ్యాంకర్ల ద్వారా వెంటనే కొత్త రుణాలు ఇప్పించే విధంగా జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి జిల్లా కలెక్టర్ ప్రయత్నించాలని ఆయన అన్నారురైతులకు మాఫీకి అన్ని రకాల అర్హతలు ఉన్న ఆధార్ కార్డులో తప్పులు ఉన్నాయని బ్యాంకు రుణ ఖాతాలో తప్పులు ఉన్నాయని వేరే వారికి ఆధార్ కార్డు లింక్ అయిందని కుటుంబంలో ఎక్కువ ఉన్నారని పాస్ పుస్తకంలో తప్పు ఉందని పలు రకాల సాంకేతిక కారణాలు రావడంతో లక్షలాది మందికి మాఫీ కాలేదని వీటన్నిటిని సరిచేసి ఈ నెల చివరి వరకు మాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు రుణమాఫీ అయ్యేంతవరకు దశలవారీగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ధర్నా అనంతరం కలెక్టరేట్ ఏవో గారికి వినతిపత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సి బాల్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ దేశీయ నాయక్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు వి వెంకటేష్ ఎండి మాలిక్ తిరుపతిరెడ్డి బాలరాజు రైతు సంఘం నాయకులు కురుమయ్య కార్తీక్ లింగం క్రాంతి రైతులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను టెండర్ల ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వటాన్ని వ్యతిరేకిస్తూ కల్వకుర్తిలోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డిఓ శ్రీను నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం, సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు సిఐటియు ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుంచి పోరాడితే 2007 సంవత్సరంలో వెల్ఫేర్ బోర్డు చట్టం చేసి 2009 నుంచి అమలు చేస్తున్నారన్నారు, భవన నిర్మాణ కార్మికలకు సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులు పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు చనిపోతే ఆరు లక్షల 30వేలు, సాధారణ మరణానికి ఒక లక్ష 30వేలు, పెండ్లి, ప్రసూతి కాన్పులకు 30వేలు ఇలాంటి పథకాలు అమలవుతున్నాయని గుర్తు చేశారు, గత ప్రభుత్వ హయాంలో నిధులు పెంచే ప్రయత్నం గానీ బోర్డుకు అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయడం గానీ చేయలేదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనంటూ సంక్షేమ బోర్డు నిధులను టెండర్ల పేర్లతో ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం సరైనది కాదన్నారు, వెల్ఫేర్ బోర్డును ప్రభుత్వమే నిర్వహించాలని వినతి పత్రం లో పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ నాయకులు రాజు, దర్శనరెడ్డి, కోశాధికారి యాదయ్యా, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య, చారి, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

## కోల్కత్తాలో జూనియర్ వైద్యురాలుపై అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

### - ఏబివిపి పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు జిల్లా కేంద్రం తెలంగాణ చౌరస్తాలో మమతా బెనర్జీ దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జూనియర్ డాక్టర్ అత్యాచారం ఎంతో బాధాకరం అలాగే ఆ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకపోవడం, దుండగులు రౌడీలు పెరిగిపోయి ప్రభుత్వ అండతో మహిళలపై దాడులు చేయడం సరికాదన్నారు. 7000 మంది దుండగులు హాస్పిటల్ పైకి వెళ్లి దాడి చేస్తున్న కూడా అక్కడ ఉన్నటువంటి ఇంటలిజెన్స్, పోలీస్ వ్యవస్థ ఏం చేస్తుందని ప్రశ్నించారు. డాక్టర్ అని చూడకుండా అతి కిరాతకంగా హింసించి అత్యాచారం చేసిన నిందితున్ని వెంటనే ఉరితీయాలని వారు డిమాండ్ .పశ్చిమ బెంగాల్లో మహిళలపై జరుగుతున్న దాడులను ఆపలేక పోతున్న చేతగాని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిందితులను వెంటనే కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోలనలను చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బతికే శివప్రసాద్, మహేష్, శివసాగర్, సాయి,కార్తీక్, వరుణ్,జయంత్, అంజి, అనుదీప్, వంశీ, గౌతమ్, జయంత్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## అన్నాసాగర్‌లో పందుల బెడదతో పోలీస్ స్టేషన్‌లో పిర్యాదుచేసిన ప్రజలు



**దామరగిద్ధ మేజర్ న్యూస్:** అన్నాసాగర్ గ్రామం లో గత కొన్ని సంవత్సరాలుగా పందుల బెడద ఎక్కువగా ఉందని పందుల గుంపులు గుంపులు గా తిరుగుతున్నాయి. రాత్రనకా పగలనకా ఇళ్లలోకి చొరబడుతున్నాయని, పందుల సంచారం వల్ల పలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పందుల సంచారం కారణంగా పిల్లలకు మెదడువాపు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పందులు విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతుండడంతో ద్విచక్ర వాహనదారులు పలుసార్లు ప్రమాదాలు బారిన పడుతున్నారు. పందులు రోడ్లపై పరుగులు తీస్తూ ద్విచక్ర వాహనాలకు అడ్డుగా రావడంతో వాహన దారులు ప్రమాదాలు బారిన పడుతూన్నమని, ఊరి పక్కన ఉన్న పండ్ల తోటలు పంట పొలాలు నాశనం చేస్తున్నాయని, గ్రామాల్లో పందులు యథేచ్ఛగా తిరుగుతున్నా వాటిని పట్టించుకోవడం నాథుడే లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అనుమతి లేకుండా పందులను వదిలి వెళ్లిన వ్యక్తిపై మంగళవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అలాగే మండల తాసిల్దార్, ఎంపీడీవో కి ఇట్టి సమస్యను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తూ గ్రామంలో పక్క పందిని కూడా ఉంచకుండా గ్రామం నుండి ఇతర ప్రాంతాలకు తొలగించాలని కోరారు. గ్రామ ప్రజలకు డెంగ్యూ మలేరియా బోదకాలు( ఫైలేరియస్) వంటి వ్యాధులు రాకుండా పందుల రహిత గ్రామం గా చూడాలని అధికారులు ఆ విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పర బ్రహ్మం, కాశప్ప, కిష్టప్ప, వెంకటప్ప, నర్సింలు, గోవిందు వెంకట్రాములు, అంజప్ప, రాములు, తదితరులు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళారు.

## ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను అందజేశారు. గద్వాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 20మంది దివ్యంగులకు చెందిన ఎలక్ట్రికల్ బాటరీ ట్రై సైకిళ్లను జోగులాంబ గద్వాల జిల్లా దివ్యాంగుల సేవసంఘమ్ అధ్యక్షులు టెంకాయల చంటి ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన అలింకో సంస్థ ద్వారా ప్రభుత్వ గుర్తుంపు పొందిన సదరం సర్టిఫికెట్ 80 శాతం వైఖల్యం కలిగి ఉన్న దివ్యాంగులకు ఉచితంగా అందజేశారు.

## రైతు బిడ్డకు డాక్టరేట్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో కామర్స్ విభాగంలో గత దశాబ్ద కాలానికి పైగా అధ్యాపకునిగా పనిచేస్తున్న వెంకటేష్ మద్దెనికి ఓయూ డాక్టరేట్ ప్రధానం చేసింది.వెంకటేష్ తల్లిదండ్రులు చంద్రకళ -కురుమూర్తి, రైతు కూలీలు,పెర్కివీడు గ్రామం, మహబూబ్నగర్ జిల్లాకు చెందిన వాళ్లు. మంగళవారం అధ్యాపకుడు వెంకటేష్‌ను పియు అధికారులు అభినందుంచారు.నిరుపేద వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వెంకటేష్ టెన్త్, ఇంటర్, డిగ్రీ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో, పీజీ ఉస్మానియా యూనివర్సిటీ లో పూర్తి చేశారు. ఈయన 2018లో సెట్ లో అర్హత సాధించడం ద్వారా ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్డీ అడ్మిషన్ పొందారు. సీనియర్ ప్రొఫెసర్ అప్పారావు పర్యవేక్షణలో మహబూబ్ నగర్ జిల్లా లో పంటల బీమా పథకాల పట్ల రైతుల అవగాహన -ఎంపిక చేసిన పబ్లిక్ మరియు ప్రైవేట్ కంపెనీలపై తులానాత్మక అధ్యయనం అనే అంశం పై పీహెచ్డీ పూర్తి చేశారు.ఈయన చేసిన పరిశోధన పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణ చేసి, ఉత్తమ పరిశోదక పత్రం ఎంపికయ్యాయి. అఖిలభారత అకౌంటింగ్ నిర్వహణ సంస్థకు పాలకమండలి సభ్యులుగా వ్యవహోరిస్తున్నారు. ప్రత్యేకంగాఏర్పాటుచేసిన సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి పరిశోధనలో యూనివర్సిటీకి మంచి పేరు తేవాలని, వెంకటేష్‌ని అభినందించారు. ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్ విభాగాధిపతి డాక్టర్ రాజకుమార్, అధ్యాపకులు డాక్టర్ అనురాధ, సురేష్, డా రవి కుమార్, డా అర్జున్ కుమార్, డా భూమయ్య, డా ప్రభాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సిద్దారమ గౌడ్, డా ఈశ్వర్, డా రవికాంత్, డా రవీందర్ రెడ్డి, డా శిలాస్, డా శ్రీనివాసులు వెంకటేష్ ను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. వెంకటేష్ మాట్లాడుతూ తన ఉన్నతికి కారణమైన తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, గురువులకు,తోటి అధ్యాపకులు అందరికీ ధన్యవాదములు తెలిపారు.

## వయోవృద్ధుల గృహం సందర్శించిన విద్యార్థులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ 7వ తరగతి విద్యార్థులు వయోవృద్ధుల గృహం సందర్శించి వారితో కలసి కొంత సేపు ముచ్చటించారు. వారు విద్యార్థులకు కథలు చెప్పారు. పాటలు పాడి వినిపించారు. పిల్లలను చూస్తే వారి మనువల్లు,మనుమరాలు చూసినట్లు ఉంది అని తెలిపారు. మీ ఇంటిలోని వృద్దులను మంచిగా చూసుకోవాలని చెప్పారు. పిల్లలు డబ్బులు జమ చేసి గోడ గడియారం,ఇడ్లి కుక్కర్, దోశ పెనం వారికి అందచేశారు. కార్యక్రమానికి ముఖ్యకారకులైన తెలుగు పండిత్ సురేందర్ గౌడ్ ను పాఠశాల కరస్పాండెంట్ సాయిలీల అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలప్ప, సురేందర్ గౌడ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న అవగాహన ర్యాలీ

### - జిల్లా సైక్లింగ్ అధ్యక్షులు తాన్ సింగ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఈనెల 29 ,మేజర్ ధ్యాన్చంద్ హాకీ క్రీడాకారుని జన్మదిన సందర్భంగా,13 వ జాతీయ క్రీడల దినోత్సవం పురస్కరించుకొని, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29న గురువారము ఉదయము 7:30 గంటలకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి పురవీధుల గుండా ప్రజల్లో అవగాహన కల్పించుటకు ఘనంగా ర్యాలీ నిర్వహిస్తున్నాము. అని ప్రజా ప్రతినిధులు ,అధికారులు, పీడీలు , పీఈటీలు, క్రీడాభిమానులు ,క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని అధ్యక్షుడు తాన్ సింగ్,కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం కోరినారు. అనంతరము జాతీయస్థాయి క్రీడాకారులకు, క్రీడా పాఠశాలకు ఎంపికైన బాలబాలికలకు సన్మాన కార్యక్రమం ఉంటుంది అని విశ్రాంత పీటి బి.గోపాలం, తాన్ సింగ్ ఈ కార్యక్రమంలో పీఈటీలు అమ్రేష్, దామోదర్, రమేష్ కుమార్ పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఘనంగా పోచమ్మ బోనాలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** నాగపూరు, రేవల్లి, బండరాయి పాకుల గ్రామలలో మంగళవారం రోజు సాయంత్రం పోచమ్మ బోనాలు అంగరంగ వైభావంగా గ్రామస్తులు నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో ఒక్కో మంగళవారం రోజు ఒక్కో గ్రామంలో పోచమ్మ బోనాలు నిర్వహించడం అనవయితీ, ఈ మంగళవారం నాగపూరు, రేవల్లి, బండరాయి పాకుల గ్రామలలో నిర్వహించారు, బోనాలు సందర్భంగా గ్రామంలోని మహిళలు, ఆడపడుచు లు ఎంతో నిష్ఠ తో స్వయం గా బోనం లు, మొలకల తొట్టి లు తయారు చేసి వాటిని చూడ ముచ్చటగా అలంకరణ చేసి ఇంట్లో పూజలు నిర్వహించి. అనంతరం వాటిని తల పై మోస్తూ గ్రామస్థులు, పెద్దలు, ప్రజలు అంత కలిసి గ్రామ సమీపంలో ఉండే పోచమ్మ గుడి వద్దకు ఊరేగింపుగా డప్పు వాయిద్యాల మధ్య వెళ్లి పోచమ్మ అమ్మవారి మొక్కులుగా వాటిని సమర్పించి. తమ మొక్కులు తీరే విధంగా పోచమ్మ తల్లి సల్లగా చూడాలి కోరుకుంటూ వెళ్లారు.

## చెరువులో చేప పిల్లలను వదిలిన మత్స్యకారులు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట శివారులో ఉన్న చెరువులలో మత్స్యకారులు తమ సొంత ఖర్చులతో మంగళవారం నాడు చేప పిల్లలను వదులుకున్నారు గత ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం ఉచితంగా చేప పిల్లలను ఇచ్చారని ప్రస్తుత ప్రభుత్వం ఇంతవరకు ఉచితంగా చేప పిల్లలను ఇవ్వనందున మత్స్యకారులే ఇబ్బందులు పడుతూ తమ సొంత డబ్బులతోనే చేపలను వదిలామని తెలిపారు బొచ్చలు రావటలు బంగారు తీగలు కొర్రమీను గడ్డి చాపలను దాదాపు 3 లక్షల రూపాయ ల డబ్బులతో పెద్ద చెరువు అమ్మ చెరువు ఎర్రగుంట రెడ్లకుంట చెరువులలో వదిలినట్లు వివరించారు ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు మేస్త్రి బాలయ్య కేతపల్లి వెంకటయ్య కోరమోని చంద్రయ్య ఎస్ రాముడు వెంకటయ్య అల్లి స్వామి లక్ష్మీనారాయణ బక్కన్న రమేష్ చంద్రయ్య బాలరాజు మైబుస్ బి నరసింహ గంగారం వెంకటయ్య గోపి శివుడు బాలయ్య తదితరులున్నారు.

## ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీయన్స్ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### - తాసిల్దార్ వెంకట్రావుకు వినతిపత్రం



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో పనిచేస్తున్నటువంటి ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ టిపిఈటిఎఫ్ రాష్ట్ర కమిటీ , జోగులాంబ గద్వాల జిల్లా ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ అసోసియేషన్ఆదేశాల మేరకు మండల తాసిల్దార్ వెంకట్రావుకు వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎలక్ట్రిషన్ లేబర్ కార్డు తీసుకొని ప్రభుత్వ కార్మిక సంక్షేమ శాఖ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఎలక్ట్రికల్ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై పరిష్కరించాలని సమస్యలను తాసిల్దారు సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండ ల ప్రైవేట్ ఎలక్ట్రికల్ అధ్యక్షులు ఆయూబ్ ,ప్రధాన కార్యదర్శి వెంకట్రాము లు, కమిటీ మెంబర్స్, రాఘవేంద్ర, జయన్న, వహీద్, మురళి, నరసింహు లు, ప్రసాద్, మాలికు, సంపత్, రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాస్ బుక్ కల్గిన ప్రతి రైతుకు ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలి




**దామ రగిద్ద మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పింది అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో దామరగిద్ద మండల కేంద్రంలో బ్యాంకు ఆవరణంలో ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి అఖిలభారత ప్రగతిల రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండ నర్సిములు రైతు సంఘం జిల్లా నాయకులు తాయప హాజరై కాంగ్రెస్ గవర్నమెంట్ చెప్పిన రెండు లక్షల రుణమాఫీ ఏదైతే ఉందో అది ప్రతి రైతుకు కూడా ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని బ్యాంకు ముందు ధర్నా చేశారు ప్రభుత్వం రేషన్ కార్డు,ఆధార్ కార్డు,ఓటర్ ఐడి కార్డుతో సంబంధం లేకుండా రుణమాఫీ వర్తింప చేయాలని .కోరింది అల చేయని పక్షంలో రైతు కూలీ సంఘం తరఫున రాష్ట్రవ్యాప్తంగా కూడా మునుముందు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో పీ వై ఎఎల్ జిల్లా సహాయ కార్యదర్శి మధు పిడీ ఏస్ యు మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్, జిల్లా సహాయ కార్యదర్శి బాల్ రాజ్,నాయకులు గొల్ల చిన్న లక్ష్మప్ప,అహ్మద్ సాబ్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కోకో వాలీబాల్ కబడ్డీ పోటీలు

అలంపూర్ మేజర్ న్యూస్: అల%శీ%పూర్ మండలంలోని ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు, 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 29/08/2024 నాడు స్థానిక మాంటిసోరి ఉన్న త పాఠశాలలో ఈ కింది క్రీడలలో అనగా కోకో, వాలీబాల్, కబడ్డీ నందు అండర్ 14 సం : లు మరియు అండర్ 17 సం: రా ల బాల బాలికలకు పోటీలు నిర్వహించబడునని మండల విద్యాధికారి అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, %్రాణ% లు మరియు %్రాజు% లు ప్రతి పాఠశాల నుండి పాల్గొనవలసిందిగా మండల విద్యాధికారి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీ భరత్ కుమార్ మరియు వివిధ పాఠశాలల పీడీలు మరియు %్రాజు% లు పాల్గొనవలసింది గా కోరారు.

## బోనమెత్తిన పల్లెలు..ప్రణమిల్లిన భక్తజనం



**చిన్నంబావి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బెక్కెం, అమ్మాయిపల్లి, గ్రామాలలో బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు గ్రామ దేవతలను పూజించే సాంప్రదాయం గ్రామ ప్రజల మధ్య విస్తృతంగా కంపడుతుందని ముఖ్యంగా తెలంగాణా రాష్ట్ర ప్రజలు అతిగొప్పగా ఈ పండు గను జరుపుకుంటారు. గ్రామదేవతలు ఎల్లమ్మ, మైసమ్మ, పోచమ్మ, పెద్దమ్మ, పోలేరమ్మ, అంకామ్మ, మారమ్మ, మహాంకాళి మొదల్కెన పలుపేర్లతో కొలవబడుతున్నారు.

## విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళ వారం అమరచింత డీఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు కంటి చూపు తక్కువ ఉన్న విద్యార్థులను గుర్తించుటకు కంటి పరీక్షలను నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిస్సార్ తెలిపారు. విద్యార్థులందరూ తప్పకుండా కంటి వైద్య పరీక్షలను చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంషినా నిషా, డాక్టర్ రఘునందన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేదకు సేవ చేయడమే నా లక్ష్యం

### - గుంజు స్వచ్ఛంద సంస్థ మండల అధ్యక్షులు రమేష్



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ప్రతి నిరుపేదకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేయడమే నా లక్ష్యమని గుంజు స్వచ్ఛంద సంస్థ మండల అధ్యక్షులు రమేష్ (ముదిరాజ్ )తెలిపారు. మంగళవారం మండలంలోవున్న పెరికివిడ్ తన సొంత గ్రామంలో ఉన్న నిరుపేదలకు నిత్యవసర వస్తువులతోపాటు కుటుంబానికి సంబంధించిన మౌలిక సరుకులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పరిసరాలను శుభ్రపరిచే విధంగా కృషి చేసిన వారిని గుర్తించి వారికి కుటుంబానికి సంబంధించిన మౌలిక సరుకులను అందించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గుంజు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న ప్రతి నిరుపేదకు కుటుంబానికి సంబంధించిన సరుకులు అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో ఉన్న ప్రతినిరుపేదకు ఏ సమస్య వచ్చినా గుంజు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. జనరల్ సెక్రెటరీ సంపత్ కుమార్, కే.నరేష్ చారి, కేశవులు, కృష్ణ, ఆంజనేయులు, శ్రీను వెంకటేశు, వంశీ, లక్ష్మమ్మ జయమ్మ నర్సింలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ, అడుగుల భజన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని ఘనంగా సన్మానించారు. సాయంత్రం నిర్వహించిన పాలవుట్ల ను కొట్టేందుకు యాదవ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉట్ల వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని యువకులను ఉత్సాహపరిచారు. పాలవుట్ల కార్యక్రమంను వివిధ గ్రామాల పట్టణ ప్రజలు తిలకించారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు పట్టణవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఆంక్షలు లేకుండా రూ. రెండు లక్షల వరకు గల రైతుల పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు, వనపర్తి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రాబర్ట్ మాట్లాడారు. రుణమాఫీకి రాష్ట్రంలో 43 లక్షల పైగా రైతులు అర్హత సాధించగా, ఆగస్టు 15 నాటికి 21 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రెండు లక్షలకు పైగా ఉన్న అప్పును చెల్లిస్తేనే రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని ఆంక్షలు పెట్టడమే కారణమన్నారు. రైతు పాస్ బుక్, బ్యాంకులో అప్పు ఖాతా పేర్లలో తప్పుల కారణంగా, రేషన్ కార్డు లేదని నెపంతో అప్పులు మాఫీ చేయలేదన్నారు. చాలా సహకార బ్యాంకులో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అప్పులు మాఫీ కాలేదన్నారు. చాలామంది రైతుల అప్పుల వివరాలని ప్రభుత్వానికి పంపలేదన్నారు.రైతుల రుణమాఫీకి బ్యాంకులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినా, బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల చాలామంది రైతుల అప్పు ఖాతాలో జమ కాలేదన్నారు. అర్హత ఉండి అప్పు మాఫీ కానీ రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి ఇండ్లకు వెళ్లి విచారణ చేసి మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా అది అమలు కావడం లేదన్నారు. ప్రతి మండలంలో వందల కొద్ది అర్హత ఉన్న మాఫీ కానీ రైతులు దరఖాస్తులు చేస్తున్నారన్నారు. రుణమాఫీ చేసిన రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ అసైన్మెంట్ భూములకు రుణాలు ఇవ్వటం లేదని ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ. 15000 ఇస్తామని ప్రకటించిన అభిప్రాయ సేకరణ పేరుతో కాలయాపన తగదన్నారు. ఈ వర్షాకాలం సీజన్ అయిపోవస్తున్న ఇంకా తేల్చకపోవడం సరికాదన్నారు. రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమ చేయాలన్నారు. ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) నాగేష్ కు వినతిపత్రం సమర్పించారు ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, సిపిఐ పట్టణ కమిటీలు ధర్నాకు మద్దతు పలికాయి.ఈ కార్యక్రమంలో జే రమేష్, శ్రీహరి, గోపాలకృష్ణ, ఎత్త మహేష్, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు లేని సమాజానికై కృషి చేయాలి

### - కోనేరు సంస్థ అసిస్టెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు



**లింగాల,మేజర్ న్యూస్:** బాల్యవివాహాలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోనేరు సంస్థ అసిస్టెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యం తో కోనేర్ సంస్థ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు ఆధ్వర్యం లో మంగళవారం పద్మన్న పల్లి, లింగాల కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయు లతో, గ్రామ ప్రజలతో బాల్యవివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.అదే విధంగ సురాపుర్ గ్రామంలో బాల్య వివాహాలు చేయరాదు అని వివిధ కుటుంబాల వారికి కౌసిలింగ్ నిర్వహించారు. బాల్య వివాహాలను నిరోధించడం, నా సామాజిక బాధ్యతగా గుర్తించి పనిచేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండని వారికి వివాహం చేయడం చట్ట ప్రకారం నేరం.దీనికి గాను రెండు సంవత్సరాల జైలుశిక్ష, లక్షరూపాయల జరిమానాతో పాటు దీనిలో భాగమైన అమ్మాయి, అబ్బాయి,వారి తల్లిదండ్రులు, బంధువులు, పెళ్ళి నిర్వాహకులు, మద్దతుదారులు అందరూ శిక్షింపబడతారు. బాల్య వివాహాల వల్ల వారి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత లేక వారి భవిష్యత్తు జీవితంలో ఎన్నో రకాల నష్టాలు జరుగుతాయో వాటిగురించి తెలియజేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు నాకు తెలిసినా, నేను చూసినా వెంటనే సంబంధిత అధికారులకు, చైల్డ్ లైన్ 1098 కి, పోలీస్ శాఖ-100కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీఎస్ఓ శారద, సురాపూర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి లలిత. అంగన్వాడి టీచర్ మహ్మద్ బీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు




**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సైకలింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయకాంతరావు ఆదేశాల మేరకు,ఈనెల 27 న ,నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లిటిల్ ఏంజిల్స్ ఉన్నత పాఠశాల మక్తల్ బాలికలకు 2 కి.మీ రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలు నిర్వహించి ప్రథమ స్థానం పొందిన అనిత, ద్వితీయ స్థానం పొందిన జయలలితను రాష్ట్రస్థాయి ఖే లో ఇండియా రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలకు నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఎంపిక చేశారని లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ జగదీష్ ప్రిన్సిపల్ మై బోలి మంగళవారము విలేకరుల సమావేశంలో తెలిపారు.రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సౌత్ జోన్ సైకలింగ్ పోటీలకు ఎంపికైన బాలికలు వచ్చే నెల 13 నుండి 15 వరకు నిజామాబాద్ లో జరుగు రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా మహిళా పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపల్ మైబోలి, పిఈటి దామోదర్ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జగదీష్ మాట్లాడుతూ మొదటిసారి మా పాఠశాల నుండి సైకిలింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని, రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన అనితను జయలలితను, అందుకు కృషి చేసిన పిఈటి దామోదరును, ఘనంగా సన్మానించి అభినందించారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, పాఠశాల కరస్పాండెంట్ జగదీష్ ,ప్రిన్సిపల్ మై బోలి, ఉపాధ్యాయ బృందము,విద్యార్థులు అభినందించారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### - ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని మంగళవారం ఏఐటీయుసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో డీపీవో ఆఫీస్‌లో డిఎల్‌పిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల మొదటి వారంలోని జీతాలు చెల్లించాలని కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు గ్రామపంచాయతి ద్వారా ప్రభుత్వమే ఇవ్వాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికులకు 40 లక్షలు చెల్లించాలని, కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు పెనుబారంగా శాపంగా మారిన మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, వారాంతపు సెలవులు ఇవ్వాలని, చదువుకున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులపై రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు నారాయణ, శాంతన్న, శ్రీను, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం : మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** జిల్లెల్ల గ్రామంలో కాసోజు వెంకట్ నారాయణ చారి (వడ్ల చిన్నోడు) అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, మాజీ ఉప సర్పంచ్ వీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దేవాలయ చైర్మెన్ కొమ్మగోని రవి గౌడ్ లు మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని భార్య జ్యోతి కి 8వేల రూపాయల ఆర్థిక సాయన్ని అందజేశారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వైస్ చైర్మెన్ శ్యాం సుందర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ పాండు రంగా రెడ్డి, యువజన కాంగ్రెస్ అద్యక్షులు శ్రీహరి, రంగారెడ్డి, ఎముక రాము, చిక్కొండ బీరయ్య, సుల్తాన్, చిక్కొండ శ్రీశైలం, డొక్కారమేష్, శ్రీరాములు, శివ, పవన్, ఎట్టయ్య, బొందయ్య, వెంకటయ్య, బాలస్వామి, శ్రీశైలం, నరసింహ, అభి, అఖిల్, మల్లేష్, మహేష్ తదితరులు ఉన్నారు.

## నిషేధిత గుట్కాల పట్టివేత : ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్‌లో ఎండి సాజిద్ అనే వ్యక్తికి చెందిన ఎంఎస్ కిరాణం షాపులో అక్రమంగా ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ద, గుట్కా ప్యాకెట్లు నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్క సమాచారంతో నారాయణపేట పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 4,500/- రూ. విలువగల గుట్కాలను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి ఎండి సాజిద్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ప్రజలకు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పాము కాటుకు గురై రైతు మృతి



**వంగూరు మేజర్ న్యూస్ :** మిట్ట సదగోడు గ్రామానికి చెందిన మేకల చిన్నయ్య 32 అనే రైతు మంగళవారం పాము కాటుకు గురై మృతి చెందాడు. తన వ్యవసాయ పొలంలో పత్తి చేనుకు గుంటుక కొడుతుండగా ప్రమాదవ శాత్తు పాము కాటుకు గురై రైతు చిన్నయ్య మృతి చెందాడు. మృతునికి భార్య కూతురు కుమారుడు ఉన్నారు. అకాల మరణంతో రైతు కుటుంబంతో పాటు గ్రామంలో విషాదఛాయలనుకున్నాయి.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన రామస్వామి అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేశ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణ సాయంగా 3వేల రూపాయల నగదును తన అనుచరుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు, నియోజవర్గ పేద ప్రజలకు భరోసా కల్పిస్తూ తన వంతుగా ఉప్పల వెంకటేష్ సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో రైతు సమితి గ్రామ అధ్యక్షులు తలసాని కృష్ణ రెడ్డి,మాజీ సర్పంచ్ వట్టేపు కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి కడల సంతోష మల్లేష్, కల్వకుర్తి మండల పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు ఉప్పల మిత్ర బృందం సభ్యులు వట్టేపు కిషోర్ , మాజీ వార్డు సభ్యులు నరేష్ గౌడ్, పార్టీ సినియర్ నాయకులు తాండ్ర తిరుపతయ్య, మల్లేశ్, ఓర్సు రాములు, శ్రీశైలం, పల్స శ్రీకాంత్ గౌడ్ ఉన్నారు.

## మేఘన్న ఆర్థిక సహాయం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండలంలో కావలి ఎల్లమ్మ రాత్రి మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే ఆదేశాను సారం శ్రీరంగాపూర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి రాజు చేతుల మీదుగా ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ వాయిద్దీన్, తోట రాఘవేంద్ర, దేవదాసు పసుల రాజవర్ధన్ పాల్గొనడం జరిగింది.

## ఆన్లైన్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట్ టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి యూనిట్స్ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం సైబర్ సెక్యూరిటీ అనే అంశంపై ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరై సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి, వాటి పట్ల ప్రజలు, యువత యెట్లా మోసపోతున్నారు. సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై జిల్లా మాట్లాడుతూ... ప్రస్తుత ప్రపంచంలో సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందుతున్నము అని మరియు అంతే వేగంగా సైబర్ నేరగాళు సైబర్ మోసాలు చేస్తున్నారు అని తెలిపారు. మోసపోయే వాళ్ళు ఉన్నంతవరకు మోసం చేస్తూనే ఉంటారని ఆయన అన్నారు. సైబర్ నేరాలను అరికట్టాలంటే అవగాహన ఒకటి మార్గమని మరియు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు, NCRB portal www.cybercrime.gov.in సైట్‌లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందించి న్యాయం చేస్తారని సూచించారు.

## తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్య - అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డా. వై. వెంకటేశ్వర్లు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** నాణ్యమైన విద్యను అందరికోసం అందించే ఉన్నత విద్యా సంస్థ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అని జాయింట్ డైరెక్టర్ మరియు డాక్టర్ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వై వెంకటేశ్వర్లు అన్నారు. ఎంవీఎస్ కళాశాలలోని రీజినల్ సెంటర్లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,దేశంలోనే మొదటిసారిగా ప్రారంభింపబడి నైపుణ్యాలతో కూడిన విద్యను అందించి అద్భుత ఫలితాలను సాధించి ఎందరో విద్యార్థుల జీవితాలతో మెరుగుపరిచిందని అన్నారు ఇంటి దగ్గరికె విద్య అనే నినాదంతో మూడు దశాబ్దాలకు పైగా డిగ్రీ పీజీ డిప్లమా కోర్సులలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు పుస్తకాలు అందించి తరగతులను నిర్వహించి సకాలంలో ఫలితాలు ప్రకటించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని అన్నారు. డిప్లమా కోర్సులలో 2024- 25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలపై ఆగస్టు 31వ తేదీ చివరి గడు అని చెప్పారు మారుతున్న కాలానుగుణంగా కంప్యూటర్ ఇన్ స్కిల్స్ వ్యక్తిత్వ వికాసం దేశాభివృద్ధి సైన్స్ మరియు టెక్నాలజీ అంశాలలో కోరసులను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అందిస్తుందని ఆయన తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ పల్లవి మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రతి పాఠ్యాంశం పై ఆడియో, వీడియోలు ఆన్లైన్లో అందుబాటులోకి తెచ్చామన్నారు ఈ విశ్వవిద్యాలయం నుండి యూజీ చేసిన విద్యార్థులు టీఎస్పీఎస్సీ, ఏపీపీఎస్సీ వంటి అన్ని పోటీ పరీక్షలతో పాల్గొనవచ్చు అన్నారు. పీజీ పూర్తి చేసిన వారు నెట్ సెట్ మరియు పిహెచ్డి కోర్సులకు కూడా అర్హులనే ఆమె తెలిపారు. ప్రొఫెసర్ దయాకర్ మాట్లాడుతూ, సార్వత్రిక విశ్వవిద్యాలయం తక్కువ ఫీజులతో అత్యున్నత ప్రమాణాలు గల నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందుబాటులో గల సమయంలో పొందే వీలుంటుంది అని తెలిపారు. విద్యావంతులు అధ్యాపకులు సార్వత్రిక విశ్వవిద్యాలయంలో విద్యార్థుల చేరిక కోసం తమ వంతు కృషి చేయాలని కోరారు. రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.సత్యనారాయణ గౌడ్, కౌన్సిలర్లు డాక్టర్ నిరంజన్, గౌడ్ డాక్టర్ హరిప్రసాద్, రాఘవేంద్ర రెడ్డి, నాగరాజు చారి ,అధ్యయన కేంద్ర సిబ్బంది రఘువర్ధన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ప్రసన్న, ఆంజనేయులు, మాధవి, కేశవులు పాల్గొన్నారు.

## బెయిల్‌పై విడుదలయిన ఎమ్మెల్సీ కవిత : సంబరాలు జరుపుకున్న బీఆర్ఎస్ నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** 165రోజుల అక్రమ రిమాండ్ నుండి ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై విడుదలైన సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి ,స్వీట్స్ పంచి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం కోసం 14ఏండ్లు పోరాటం చేసి 10 ఏండ్లు తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా పునర్నిర్మాణం చేసిన కె.సి.ఆర్ ను ఎదుర్కోలేక కవిత ను అరెస్టు చేసి పైశాచిక ఆనందాన్ని పొందారని ఆరోపించారు. న్యాయ స్థానాలపై గౌరవంతో కవిత 165 రోజులు అక్రమ రిమాండ్ అనుభవించి అనారోగ్యం పాలయ్యారని కేవలం ఏటువంటి ఆధారాలు లెక్కున్నా కేవలం ఆరోపణలతో ఒక ఆడ కూతురిని బంధిచడాన్ని బి.ఆర్.ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. చివరకు న్యాయం ధర్మం గెలిచిందని నేటి ఈ తీర్పు రేపటి తుది తీర్పు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రఘువర్ధన్ రెడ్డి, నాగన్న యాదవ్, గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్, నీలస్వామి, స్టార్ రహీమ్, ప్యాట తిరుపతయ్య,హేమంత్ ముదిరాజ్, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, సునీల్ వాల్మీకి, మోహన్ యాదవ్, ప్రేమ్ కుమార్, రాం లక్ష్మణ్, సిరివాటి శంకర్, ముద్దు సార్, రంగం రాములు, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి : ఎస్ఐ ఎస్ఎం. నవీద్

**కృష్ణ మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని ఎస్సై నవీద్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని గుడేబల్లూర్ లోని 167 జాతీయ రహదారి చెక్ పోస్ట్ సమీపంలో ఎస్సై నవీద్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బైకులు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ను, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ ను తప్పకుండా ధరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్సై నవీద్ హెచ్చరించారు.

## పాఠశాలలో విద్యార్థులకు వసతులు కల్పించాలి - అఖిలపక్ష కమిటీ నాయకులు





**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో పిఎస్ భరత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని మంగళవారం రోజు.అఖిలపక్ష కమిటీ నాయకులు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాఠశాలలో సరైన వసతులు లేక లెట్రిన్ బాత్రూంలో లేక చాలా ఇబ్బంది పడుతున్నారని విద్యార్థుల పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు తక్షణమే అఖిలపక్ష కమిటీ నాయకులు ,స్కూల్లో ఉన్న ప్రధానోపాధ్యాయిని కలిసి స్కూల్ లో.విషయాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలన్నీ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అఖిలపక్ష కమిటీ. అధ్యక్షులు .చాకలి ఆంజనేయులు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు. ఎస్ఎంసి చైర్మన్ అశ్వ మారెన్న గాజుల వెంకటేష్ .హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు షూస్ పంపిణీ హర్షణీయం

### - ఎమ్మెల్యే మాతృమూర్తి శశికళా రెడ్డి





**రాజాపూర్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు షూస్ పంపిణీ హర్షణీయం అని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశికళా రెడ్డి అన్నారు. మంగళవారం శశికళా రెడ్డి రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి, ఇదిగానిపల్లి, బీబీనగర్ తాండ, తదితర ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు సరిగా షూస్ లేకపోవడంతో తన కుమారుడు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ముందుకు వచ్చి షూస్ అందజేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ షూ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## డిసిసిబి నూతన చైర్మన్‌కు ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి నూతన చైర్మెన్ గా ఎన్నికైన మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డిని డిసిసిబి ఆడిటోరియంలో కల్వకుర్తి పిఏసిఎస్ చైర్మెన్ తలసాని జనార్దన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిఏసిఎస్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పిఏసిఎస్ వైస్ చైర్మెన్ శ్యామ్, రంగాపూర్ ఛైర్మెన్ సురేందర్ రెడ్డి, చారకొండ ఛైర్మెన్ గురవయ్య గౌడ్, మిడ్జిల్ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అల్వాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆయుర్వేద వైద్య శిబిరం విజయవంతం



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీ లో. నేషనల్ ఆయుష్ మిషన్ తరుపున మంగళవారం. జిల్లా ప్రోగ్రాం అధికారి సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో 66 మంది కి. పరీక్షలు నిర్వహించి రకాల ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేదిక్ మందులను ఉచితంగా పంపిణీ చేశారు ఈ ఈ సందర్భంగా. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ. ఎలాంటి దుష్ప్రభావాలు లేని భారతీయ వైద్య విధానం అయిన ఆయుర్వేదాన్ని ప్రజలందరూ సూచించారు ఈ కార్యక్రమంలో వైద్యులు. శ్రీదేవి. గాయత్రి. నర్మద. బీచ్యనాయక్. తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలి

### - రూరల్ సీఐ నాగార్జున గౌడ్, ఎస్ఐ రవి నాయక్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** మండలంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, రాజాపూర్ ఎస్ఐ రవి నాయక్ సూచించారు. రాజాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రత్యేకంగా పోలీసులను అందుబాటులో ఉంచుతామని, ప్రజలు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించి భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని కోరారు. వినాయక మండపాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని, డీజేలకు పర్మిషన్ లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## బదలీపై వెళ్లిన అదనపు కలెక్టర్‌ను సన్మానించిన కలెక్టర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ నారాయణపేట జిల్లా నుండి హైదరాబాద్ కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్. బదిలీ పై వెళుతున్న అదనపు కలెక్టర్ ను సన్మానించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ఈ జిల్లాకు అందించిన సేవలు, జిల్లా అభివృద్ధికి చేసిన కృషికి వారిని అభినందించారు. కార్యక్రమంలో హాజరైన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతు అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ పనిచేసిన తీరును కొనియాడారు. ఈ రెండేళ్ళలో ఎమ్మెల్సీ ఎన్నికలు, శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో వారి పాత్ర ఎంతో కీలకంగా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు బెల్ మంజూరు పట్ల హర్షం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎమ్మెల్సీ కి కవితకు సుప్రీంకోర్టు బెల్ మంజూరు చేయడంతో రాష్ట్ర సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, జెడ్పిటిసి బాసు శ్యామల హనుమంతు నాయుడు, కే ప్రేమలత పల్లయ్య, రంగు మద్దిలేటి, అంగడి బసవరాజు, టవర్ మక్బూల్, బి గోపాల్, యువ నాయకుడు కిరణ్, మజ్, జోగులాంబ జిల్లా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనల తర్వాత బెయిల్ ఆదేశాలు ఇచ్చిందన్నారు.

## ఘనంగా బోనాల పండుగ సంబరాలు

















**వనపర్తి రూరల్, మేజర్‌న్యూస్:** పెద్దగూడెం గ్రామపంచాయతీ పరిధిలో పోచమ్మ బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈ పండుగలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రొయ్యల రమేష్ , గ్రామం లో ప్రజలందరు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం పోచమ్మ అమ్మవారి బోనాలు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో మంగళవారం కొన్నూర్ గ్రామస్తులు బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో మహిళలు బోనాలతో ర్యాలీగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, మహిళలు,చి న్నారులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాలలో పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. నాగసానిపల్లి, వెంకటాపూర్, జానంపేట పలు గ్రామాలలో ఆడవాళ్లు, చిన్నారులు బోనం బుడ్లకు పసుపు కుంకుమలతో ముస్తాబు చేసి, పూల మాలలతో చిన్నారులు పట్టు చీరలు కట్టుకొని బోనాలను ఎత్తుకొని తప్పెట్ల శబ్దాలతో చిందులు వేసుకుంటూ బోనాలను పోచమ్మకి సమర్పించారు.

**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలో మంగళవారం నాడు రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు రామలింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి అమ్రాబాద్ మాజీ జెడ్పిటిసి డాక్టర్ సి అనురాధ ముఖ్యఅతిథిగా హాజరైనారు, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ బోనాల సందర్భంగా పోతురాజు, శివసత్తుల నృత్యాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు రామలింగయ్య యాదవ్, మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, తదితర ప్రజాప్రతినిధులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** గ్రామ దేలతల ఆశీస్సులతో పల్లెలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ తెలకపల్లి మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లిలో బోనమెత్తిన మహిళలు మంగళవారము పోచమ్మ ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ మహిళా లు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలపై దృష్టి పెట్టండి : జిల్లా ఎస్పీ డి. జానకి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ జానకి తెలిపారు.మంగళవారం జిల్లా ఎస్పీ స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా పోలీసులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో పోలీసులు స్నేహపూర్వకంగా ఉండాలన్నారు.రాబోయే వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు శాంతి సమావేశాలను నిర్వహించాలన్నారు.మండలంలోని అఖిలపక్ష నేతలు, అన్ని మతాల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి పండుగలను శాంతియుతంగా జరిగేలా చూడాలన్నారు.పోలీస్ స్టేషన్ లో ఎలాంటి పెండింగ్ కేసులు లేవన్నారు.అనంతరం పలు రికార్డులను జిల్లా ఎస్పీ పరిశీలించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ డి.ఎస్.పి వెంకటేశ్వర్లతో కలిసి మొక్కను నాటారు.అంతకుముందు శ్రీ కురుమూర్తి స్వామి జాతర మైదానంలో పోలీస్ అవుట్ పోస్టింగ్ భవనాన్ని పరిశీలించారు.గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణకై పూర్తిస్థాయిలో పోలీస్ సిబ్బందిని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.25 మంది పైగా పోలీసులు ఉండాలి కానీ ఏడుగురు పోలీసులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, పూర్తిస్థాయిలో శాంతిభద్రతలపై దృష్టి సారించలేకపోతున్నారని ఈ సమస్యపై జిల్లా ఎస్పీ దృష్టి సాధించి పూర్తిస్థాయిలో సిబ్బంది నియమించేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.జిల్లా ఎస్పీ వెంట సిఐ రామకృష్ణ, ఎస్సై ఆర్ శేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చక్రపాణిని వెంటనే అరెస్టు చేసి, ఉద్యోగం నుండి తొలగించాలి : ప్రజా సంఘాల నాయకులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** కుల వివక్షతతో దళిత జంటను ఉద్దేశపూర్వకంగా పెళ్లి కి అడ్డుపడి అవమానపరిచిన పూజారి, సీనియర్ అసిస్టెంట్ చక్రపాణిని వెంటనే అరెస్టు చేసి, ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు మహాధర్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఈనెల 18న ఆదివారం ముడుమాల్లో దళిత వధూవరుల పెళ్లికి అడ్డుపడి అవమానపరిచిన పూజారి పై 19న ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయిన ఆ నిందితుని ఇప్పటివరకు పోలీసులు అరెస్టు చేయకపోవడం విడ్డూరమన్నారు. ఈ కార్యక్రమంలో ముడుమల్ దళిత న్యాయ పోరాట కమిటీ, అంబేద్కర్ యువజన సంఘం మక్తల్, కుల నిర్మూలన పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, అంబేద్కర్ యువజన సంఘం ముడుమల్, బీసీ ఐక్యవేదిక, ప్రజా కళా మండలి, మాహత్మ జ్యోతిబాపూలే బీసీ సంఘం, జోగిని వ్యతిరేక పోరాట సమితి, బహుజన సమాజ్ పార్టీ, ధర్మ సమజ్ పార్టీ, దళిత బహుజన ఫ్రంట్, ఆయా మండలాల అంబేద్కర్ యువజన సంఘాలు, మాల మహానాడు,పలు ప్రజా సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేసి న్యాయం చేయాలి

### : తపస్ సభ్యత్వ అభియాన్‌లో షేర్ కృష్ణారెడ్డి నరసింహ



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేసి న్యాయం చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. దన్వాడ మండలం యందు సురేష్ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ అభియాన్ లో భాగంగా షేర్ కృష్ణ రెడ్డి ఉపాధ్యాయులను కలిసి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అనేక చిక్కులతో ఉన్నప్పుడు అప్పటి ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ద్వారా పరిష్కారం కోసం తపస్ చేసిన కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తగు ఆదేశాలు జారీ చేసింది.కానీ అప్పటి ప్రభుత్వం తగిన చొరవ తీసుకోనందున ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు నోచుకోలేదని వాపోయారు.ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం తగు చొరవ తీసుకొని అమలు చేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి కోరారు.పెండింగ్ లో ఉన్న డిఏ లు విడుదల చేయాలని, నూతన పీఆర్సీ ఇవ్వాలని, జీఓ 317 బాధితుల సమస్య త్వరగా పరిష్కరించాలని, ఈ సభ్యత్వంలో భాగంగా జిహెచ్ఎం గాయత్రి శైలజ శ్రీదేవి సురేఖ జిల్లా ఉపాధ్యక్షులు కనకప్ప గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## వరికి ధర్మమే గెలిచింది

### - బి.ఆర్.ఎస్.పార్టీ జిల్లా అధ్యక్షులు యస్.రాజేందర్ రెడ్డి



**నారాయణపేట మేజర్ న్యూస్:** ఎమ్మెల్సీ కవిత కు సుప్రీం కోర్ట్ నుండి బెయిల్ మంజూరు చేయడం తో చాలా సంతోషం వ్యక్తం చేశారు. నారాయణపేట తొలి ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ 166 రోజులు అక్రమంగా జైలులో పెట్టినా ఒక్క ఆధారం కూడా చూపలేకపోయారన్నారు. ఢిల్లీ మద్యం కేసులో బి.ఆర్.ఎస్. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు నిర్ణయాన్ని నేను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను అన్నారు. నమ్మదగిన సాక్ష్యాలు లేకుండా, ఆరోపించిన నేర ఆదాయాన్ని రికవరీ చేయకుండా, కేవలం 'ఆమోదించేవారి' ప్రకటనల ఆధారంగా కేవలం అంచనాల ఆధారంగా పౌరులను అరెస్టు చేయడం అనేది రాష్ట్ర అపహరణ మరియు భారత ప్రభుత్వం చేసిన రాజకీయ ప్రతీకార చర్య తప్ప మరొకటి కాదు. ఇది పూర్తిగా చట్టవిరుద్ధం అనైతికం అని ఆయన పేర్కొన్నారు.

## సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల (బాలికల) ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశలు : ప్రిన్సిపాల్ యాదమ్మ

**నారాయణపేట మేజర్‌న్యూస్:** జిల్లాలో విద్యార్థులకు ఇంటర్ మొదటి సంవత్సరంప్రవేశం కోసం %ు+ూఔ=ూ/జీజ (+×=ూూ%) నారాయణపేటలో ఈరోజు ఉదయం:9:00 నుండి సాయంత్రం 4:00 ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం మరియు ఒకేషనల్ ఇంగ్లీష్ మీడియం కోర్సుల లో మిగిలిపోయిన సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్స్ ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ యాదమ్మ తెలియజేశారు. విద్యార్థులు తప్పని సరిగా ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో రావాలని అని కళాశాల ఖాళీల వివరాలు ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం ఎస్సీ-11, ఎస్టీ- 02, బీసీ ఇ (మైనార్టీ)-02. ఒకేషనల్ ఇంగ్లీష్ మీడియంఎస్టి- 01, బీసీ ఇ (మైనార్టీ) 01 లు ఉన్నాయని స్పాట్ అడ్మిషన్ కోసం హాజరు అయ్యే విద్యార్థులు టీసీ, బోనఫైడ్, కులం, ఆదాయం ఒరిజినల్ సర్టిఫికెట్ తో పాటు విద్యార్థిని, తల్లిదండ్రుల ఆధార్ కార్డ్ లు, రేషన్ కార్డ్ జీరాక్స్‌లు, 5 ఫోటో అలాగే సర్టిఫికేట్ ల అన్ని రెండు సెట్ల జీరాక్స్ తీసుకొని రావాలని సందేహాల నివృత్తి కోసం 9704550219 పొన్ నంబర్‌ను సంప్రదించాల్సిన కోరారు.

## జిల్లా కలెక్టర్ చేత సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు దినేష్ వర్మ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30న సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరఫున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను మంగళవారం పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పంతిగి చిన్నయ్య, నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు గోపాల్, నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షులు గణేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సునీల్ యాదవ్, జిల్లా నాయకులు గజలప్ప, సందకృష్ణ , జిందప్ప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాటేపాక లక్ష్మయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** హైదరాబాద్ సోమాజిగూడలోనీ డక్కన్ హాస్పిటల్ లో రంగారెడ్డిగూడకు చెందిన కాటేపాక ఆనంద్ వాళ్ళ నాన్న లక్ష్మయ్య ఆరోగ్య పరిస్థితి బాగాలేక రెండు రోజుల క్రితం ఆసుపత్రిలో జాయిన్ కావడం జరిగింతో.. ఈ విషయం తెలుసుకొన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మంగళవారం ఆయనను పరామర్శించి ధైర్యం ఇచ్చారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వెంట ఆనంద్, నర్సింలు, జైపాల్ తదితరులు ఉన్నారు.

# జమ్ములమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు







**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు శ్రీ శ్రీ శ్రీ జములమ్మ పరశు రాముడు స్వామి దేవాలయంలో జమదగ్ని సమేత శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మ వారి కళ్యాణోత్సవము సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణ మోహన్ రెడ్డి అమ్మవారికి సాంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్, ఈవో, వేద బ్రాహ్మణులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే దంపతులు కు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే దంపతులు వేద పండితులచే సాంప్రదాయబద్ధంగా శ్రావణమాసం చివరి మంగళవారం పురస్కరించుకొని పచ్చటి పందిరిలో లోక జనని జమదగ్ని సమేత శ్రీ జమ్ములమ్మ అమ్మ వారి కళ్యాణోత్సవము మంగళ వాయిద్యాలతో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నడిగడ్డ ఇలవేల్పు శ్రీ జమ్ములమ్మ అమ్మ వారి కళ్యాణ మహోత్సవంలో 4వ వార్షికోత్సవంలిలో గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినదన్నారు. జములమ్మ అమ్మవారి దర్శించుకోవడానికి ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తమ మొక్కలను తీర్చుకోవడానికి అమ్మవారిని దర్శించుకోవడానికి ప్రతి సంవత్సరం జనవరి నుండి జూన్ వరకు ఈ జములమ్మ అమ్మవారిని దర్శించుకుని విచ్చేస్తుంటారు, వారికి అన్ని సౌకర్యాలను కల్పిస్తూ భవిష్యత్తులో జములమ్మ అమ్మవారి పుణ్యక్షేత్రంగా ఏర్పడే విధంగా కృషి చేస్తామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులను కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్ పర్సన్ గాయత్రి సతీష్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, సత్య రెడ్డి, జి. వేణుగోపాల, ఆలయం కమిటీ డైరెక్టర్స్ అభిలాష్, ఓం ప్రకాష్, నాయకులు గోవిందు, భగీరథ వంశీ ధర్మ నాయుడు, శంకర్, వీరేష్, మౌలాలి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈదమ్మ, పోచమ్మ బోనాలు

### - శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు అద్దం పట్టే విధంగా ఈదమ్మ పోచమ్మ బోనాలను నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోమంగళవారం ఈదమ్మ పోచమ్మ గుడి దగ్గర మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ కోరికలు నెరవేరాలని మ్మెక్కుకున్నారు. శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఈదమ్మ పోచమ్మ బోనాల సందర్భంగా నాగర్కర్నూల్ పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుతనం ఉట్టిపడే విధంగా ఆడపడుచులు, చిన్నారులు అతి సుందరంగా బోనాలను ముస్తాబు చేసి అమ్మవారికి సమర్పించి వారి మనసులో ఉన్న కోరికలను అమ్మవారితో వేడుకొని కోరికలు నెరవేరితే వచ్చే సంవత్సరం మళ్లీ బోనం సమర్పిస్తానని ముక్కులు ముక్కుకొని అమ్మవారి కృపతో వారు కోరుకున్న కోరికలు నెరవేర్చి వారిని ఆయురారోగ్యాలతో కాపాడుతున్న తల్లి ఈదమ్మ పోచమ్మ దేవతలని కొనియాడారు. భవిష్యత్ తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు తెలిసే విధంగా కందనూ లు ఆడపడుచులు బోనాలు సమర్పించడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు దేశానికి ఒక చిహ్నామని కొనియాడారు. కౌన్సిలర్ లు కొత్త శ్రీనివాసులు, తీగల సురేంద్ర, సుల్తాన్, ఎండి నిజాముద్దీన్, కాంగ్రెస్ నాయకులు సంతోష్ గౌడ్, హరీష్ గౌడ్, తీగల సుభాష్, ఆడపడుచులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్ లకుడ్రైనేజి సిసి రోడ్ల నిర్మాణానికి 52 లక్షల రూపాయలతో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మరుగుదొడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు సక్రమంగా నిర్వహించకుండానే ప్రారంభించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే అభివృద్ధి పనులు మొదలుపెట్టిందని, అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకట్ నారాయణ , కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగన్న, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ ,మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ విజయ్, గోపి స్వామి, రామకృష్ణ, హనుమాన్ రావు, మాజీ సర్పంచ్ సత్యం, టి సి నాగన్న, మహదేవన్ గౌడ్, సాయిబాబా, కాజా మైనుద్దీన్ , శాంతన్న, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరి ధిలోని చాకలి గుడిసెలు గ్రామానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రోడ్డు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. డిండి పీడబ్ల్యుడి రోడ్డు నుండి సాకలి గుడిసెలు గ్రామ వరకు మూడు కోట్ల పదిహేను లక్షల రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రవాణా వసతి మెరుగుపడాలంటే మెరుగైన రోడ్లు అవసరమని ఆయన అన్నారు. ఎన్నో ఏళ్లుగా రోడ్డు మార్గం సక్రమంగా లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న చాకలి గుడిసెలు గ్రామ ప్రజలకు రోడ్డు నిర్మాణం జరగనుండడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావు ప్రతాపరెడ్డి వెంకట్ రెడ్డి కడారి మల్లయ్య క్యామ మల్లయ్య లాలు యాదవ్ వెంకటయ్య విష్ణు పంచాయతీరాజ్ శాఖ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి,
గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి,
రూరల్, ఊట్కూర్, గుండుమాల్, మద్దూరు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757